తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

TMEDIA

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

2026
జూలై
22
బుధవారం

- సంపుటి : 11
- సంచిక : 203
- పేజీలు : 8
- వెలు: : ₹4/-


# నెరుగా విద్యార్థుల ఖాతాల్లో కే స్కాలర్‌షిప్ డబ్బులు

## తొలుత దరఖాస్తు చేసిన వారికి తొలి ప్రాధాన్యం




: తెలంగాణాలో 2026-27 విద్యాసంవత్సరం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు బోధన ఫీజులు, ఉపకార వేతనాలు వారి వ్యక్తిగత బ్యాంకు అకౌంట్లలో జమ కామన్నాయి. తొలుత అప్లై చేసిన వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని ఐస్నభిటి ప్రభుత్వం తెల్వదించింది. తొలివిడతలో వచ్చిన దరఖాస్తుల్లో నిబంధనలకు అనుగుణంగా పూర్తి ఫీజులు ఆగస్టు 15 నాటికి రిలీజ్ చేస్తామని ప్రకటించింది.

- SC విద్యార్థులకు రెండేళ్లుగా తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమలు
- ఈ ఏడాది నుంచి ST, BC, మైనార్టీ, EBC, దివ్యాంగ విద్యార్థులకు కూడా కొత్త విధానం
- ఈ-పాస్‌లో అప్లికేషన్ పద్దతని ప్రభుత్వం మార్చింది
- పడో తరగతి పేరు ఆధార్‌తో సరిపోలాలని తప్పనిసరి
- పేరు సరిపోని వారు ఆధార్‌లో మార్పు చేసుకోవాలి

### దరఖాస్తు ఇలా:

2026-27 ఈ-పాస్ దరఖాస్తు విధానం మూడు ఫేజ్‌లుగా ఉంటుంది.

1. డెమో అథెంటికేషన్
2. బయోమెట్రిక్ అథెంటికేషన్
3. రిజిస్ట్రేషన్

డేస్కాలర్, కాలేజ్ ఎటాచ్డ్ హాస్టలర్స్ (సిరీస్) ఫ్రెష్టర్స్, రెన్యూవల్ విద్యార్థులు నేరుగా, పభత్వ భ్రోస్టల్‌లోని విద్యార్థులు సంబంధిత వార్డెన్‌లలాగిన్ ద్వారా అప్లై చేయాల్సి ఉంటుంది.

వివరాలకు: అధికారిక వెబ్‌సైట్ https://epass.telangana.gov.in

# రేపే అకౌంట్లోకి రూ.13 వేలు.. అందరూ రెడిగా ఉండండి.. టైమ్ ఇదే..




ఏపీలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు గుడ్ న్యూస్ అందింది. జూలై 22వ తేదీ నుంచి 'తల్లికి వందనం' పథకం డబ్బులను లబ్దిదారుల అకౌంటలో ప్రభుత్వం జమ చేయనున్నది.

- ప్రభుత్వం అందించే మొత్తం: రూ.15,000
- స్కూల్ నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకునే: రూ.2,000
- తల్లిదండ్రుల ఖాతాలో జమ: రూ.13,000
- ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు వర్తిస్తుంది
- జూలై 22 నుంచి 24 వరకు నిధుల విడుదల

### జాగ్రత్త.., సైబర్ నేరగాళ్లకు బలి కాకండి!

- నకిలీ లింకులు, యాప్స్‌పై క్లిక్ చేయకండి
- మీ బ్యాంక్ వివరాలు, OTP, PIN, ఆధార్ వివరాలు ఎవరికీ చెప్పకండి
- ఫేక్ మెసేజ్‌లను నమ్మి మోసపోకండి
- సందేహం ఉంటే అధికారిక వెబ్‌సైట్ లేదా హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి



# బడి కోసం గురువు తపన

## తన జీతంతో పాఠశాల రూపురేఖలు మార్చేసిన హెచ్‌ఎం




చదువు చెప్పే బడి, ఆ చిన్నారుల పాలిట ఓ చీకటి గదిలా మారింది. కనీస వసతులు లేక పిచ్చి మొక్కల మధ్య ఆ పాఠశాల కళావిహీనంగా తయారైంది. ఆ పరిస్థితులను చూసి ఓ గురువు మనసు చలించిపోయింది. దాతల కోసం తిరిగినా ఎవరూ స్పందించకపోవడంతో తన సొంత జీతాన్నే ఆ బడి కోసం ధారపోశారు. ఆ మారుమూల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను సమూలంగా మార్చేశారు.

### కనీస వసతలేల్లేక:

- అనంతపురం జిల్లాలోని గుత్తి మండలంలో కొండల మధ్య ఉంది కే.ఏబిబిచెర్ల గ్రామం.
- గ్రామ జనాభా: 300 మంది మాత్రమే
- సెల్‌ఫోన్ సిగ్నల్ కూడా సరిగా ఉండదు.
- ఇక్కడి ప్రాథమిక పాఠశాలలో 53 మందికి పైగా విద్యార్థులు.
- కేవలం 2 తరగతి గదులు మాత్రమే.
- భవనం దయనీయ స్థితిలో ఉండేది.

### సొంత జీతంతోనే:

- దాతల కోసం పలువురు తిరిగినా ఫలితం రాలేదు.
- ఆయన నిరాశ చెందకుండా తన సొంత జీతం నుంచి బడిని బాగు చేయాలని ముందడుగు వేశారు.
- తన జేబులోంచి రూ.64,300 వెచ్చించి పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభించారు.



హెచ్‌ఎం ఓబులేసు
(కే.ఏబిబిచెర్ల ప్రాథమిక పాఠశాల)